తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
7 మే 2024
సంపుటి : 01
సంచిక : 339
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పంటనష్టపోయిన రైతులకు పరిహారం

- ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఉత్తర్వులు
- ఇసి అనుమతితో జివో జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

తరంగాలు-హైదరాబాద్

తెలంగాణలో పంట నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో పంట నష్టపోయిన బాధిత రైతులకు పంట నష్టం నిధులు విడుదల చేసింది ప్రభుత్వం. ఈ మేరకు జీవో విడుదల చేసింది. పంట నష్టం నిధులు విడుదల చేసేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15,814 ఎకరాల్లో పంట నష్టం జరుగగా.. 15,246 మంది రైతులకు

-మిగతా 2 లో

## కెసిఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే

తరంగాలు-మెదక్,



మెదక్‌ను అభివృద్ధి చేసిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి నానా మాటలు అంటున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. కేసీఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే. ఈ ఎన్నికల్లో రేవంత్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి అని హరీశ్‌రావు సూచించారు. మెదక్ జిల్లా నర్సాపూర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. దేశాన్ని

-మిగతా 2 లో



## కవితకు దక్కని ఊరట

-బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరణ
-పలుమార్లు బెయిల్ దరఖాస్తుల తిరస్కరణ

న్యూఢిల్లీ,
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మరోమారు నిరాశే ఎదురయ్యింది. బెయిల్ ఇచ్చేందుకు కోర్టు తిరస్కరించింది. ఇప్పట్లో బెయిల్ వచ్చే అవకాశాలు అస్సలు కనిపించట్లేదు. తనకు బెయిల్ మంజూరు చేయాలని సీబీఐ ప్రత్యేక కోర్టు రౌస్ అవెన్యూ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు తిరస్కరించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు

-మిగతా 2 లో

# మోడీ గ్యారెంటీకి వారెంటీ అయిపోయింది



- కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు అండ
- కిషన్ రెడ్డిని ఓడిస్తేనే తెలంగాణకు మేలు
- దానం గెలిస్తే కేంద్రమంత్రిని చేయిస్తా
- సికింద్రాబాద్ ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి

తరంగాలు-హైదరాబాద్,

కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి ఒరగబెట్టిందేమీ లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కనీసం సొంత నియోజకవర్గానికి కూడా సేవలచేయలేదన్నారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా అంబర్‌పేటలో రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి అయిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ కు ఓఆర్ఆర్, ఫార్మా పరిశ్రమలు వచ్చాయన్నారు. గతంలోనే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు తీసుకువచ్చామని చెప్పారు. ఇకపై అంబర్‌పేటలోని బతుకమ్మ కుంటలోనే బతుకమ్మ నిర్వహిస్తామని తెలిపారు. మరోసారి కిషన్ రెడ్డి

-మిగతా 2 లో



## నేడు మూడోదశ పోలింగ్

అహ్మదాబాద్‌లో ఓటేయనున్న ప్రధాని మోడీ

అహ్మదాబాద్,
ప్రధాని నరేంద్ర మోదీ... తన ఓటు హక్కును మంగళవారం వినియోగించు కోనున్నారు. అహ్మదాబాద్‌లోని నిషాన్ ఉన్నత పాఠశాలలో ఆయన తన ఓటు వేయనున్నారు. దేశవ్యాప్తంగా మూడో దశ పోలింగ్ మంగలవారం జరగనుంది. అందులోభాగంగా గుజరాత్‌లోని 25 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. మరోవైపు అహ్మదాబాద్ నగరంలోని ఆరు పాఠశాలలకు ఈ మెయిల్ ద్వారా

-మిగతా 2 లో



## వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం

- రిజర్వేషన్ల పరిమితిని 50శాతం పరిమితి తొలగిస్తాం
- రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి
- మధ్యప్రదేశ్ ప్రచారంలో రాహుల్ వెల్లడి

తరంగాలు-భోపాల్,

కుల ఆధారిత రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్దేశించిన 50 శాతం గరిష్ఠ పరిమితిని తొలగించి దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులకు రిజర్వేషన్ల కోటాను కాంగ్రెస్ పెంచుతుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని రత్లాంలో ఒక ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఈ ఎన్నికల్లో పోరాడుతున్నామని చెప్పారు.రాజ్యాంగాన్ని అంతం చేయాలని, మార్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆలోచిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్, ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన చెప్పారు. జల్(నీరు), జంగల్(అడవులు), జమీన్(భూమి)పై రాజ్యాంగం మీకు హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను తొలగించాలని, సంపూర్ణ అధికారం

-మిగతా 2 లో

## ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు



- ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం
- బిజెపి, బిఆర్ఎస్‌లతో దేశానికి ప్రమాదం
- మధిరలో ప్రచారంలో డిప్యూటి సిఎం భట్టి

తరంగాలు-ఖమ్మం,

ఎన్నికల ముందు తాము ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచడం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగియగానే

-మిగతా 2 లో

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఎపిలో అభివృద్ధి సాధ్యం



- ఆర్థిక నిర్వహణలో వైకాపా విఫలం
- అవినీతి నిర్వహణలో మాత్రం సక్సెస్
- పూర్తి అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వం
- మూడు రాజధానుల పేరిట రాజధానికి ఎసరు
- మద్యనిషేధం పేరుతో సంత మద్యం వ్యాపారం
- పోలవరానికి డబ్బులు ఇచ్చిన పూర్తికాని వైనం
- రాజమండ్రి సభతో ప్రధాని మోడీ పిలుపు

తరంగాలు-రాజమహేంద్రవరం టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని ప్రదాని పేర్కొన్నారు. అయితే అలాంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఈ వైసీపీ ప్రభుత్వం అప్పుల ఊబిలో నెట్టిందని విమర్శించారు.

-మిగతా 2 లో



## కరీంనగర్‌లో కాంగ్రెస్ పోటీయే కాదు

- బిజెపితోనే మనకు పోటీ
- కష్టపడితే గెలుపు మనదే: కెటిఆర్

తరంగాలు-రాజన్న సిరిసిల్ల,

కరీంనగర్‌లో మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు.. బీజేపీతోనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చిన్నచిన్న మనస్పర్థలు పక్కనపెట్టి పని చేస్తే వినోద్ కుమార్ భారీ మెజార్టీతో గెలుస్తారు.. మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తంగళ్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మోడీ

-మిగతా 2 లో

## మోదీ గ్యారెంటీకి వారెంటీ అయింది

(మొదటి తరువాయి)

ఎంపీ అయితే ఉపయోగం లేదని.. దానం నాగేందర్ ను లక్ష మెజార్టీతో గెలిపిస్తే కేంద్రమంత్రిని చేసే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు . మోదీ గ్యారెంటీకి వారెంటీ అయిపోందని, రాహుల్ గాంధీ ప్రధాని కాబోతున్నారని జోస్యం చెప్పారు. అప్పుడే దేశానికి విముక్తి అన్నారు. ఈ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిన బీజేపీకి కర్రుకాల్చి వాత పెట్టాలని రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో గుజరాత్ వర్సెస్ తెలంగాణ రాజకీయాలు నడుస్తున్నాయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో గుజరాత్ మోదీని ఓడించి, తెలంగాణ ఇచ్చిన రాహుల్ గాంధీని గెలిపించి కాంగ్రెస్ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీఆర్ఎస్ – బీజేపీ పార్టీలు ఒక్కటయ్యాయని ఆరోపించారు. ఈ ప్రచారంలో దానం నాగేందర్, విహన్మంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాలు, గిరిజనుల కోటా పెంచుతాం

(మొదటి తరువాయి)

తన వద్దనే ఉంచుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారని చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకుని రాహుల్ ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ కారణంగానే 400కి మించి సీట్లు కావాలంటూ బిజెపి నాయకులు నినాదాలు ఇస్తున్నారని, అయితే 400 మాట అటుంచి కనీసం 150 సీట్లు కూడా ఆ పార్టీకి రావని ఆయన జోస్యం చెప్పారు. రిజర్వేషన్లు తొలగిస్తామని వారు అంటున్నారని, కాని 50 శాతానికి మించి మీకు రిజర్వేషన్లు పెంచుతామని తాను ఈ వేదిక నుంచి హామీ ఇస్తున్నానని రాహుల్ తెలిపారు. పేదలు, వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీలకు అవసరమైన మేరకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సంబంధించిన వార్తలను మీడియా చూపించదని ఆయన ఆరోపించారు. మీ పిల్లలను అత్యాచారం చేస్తారు..మీ భూమిని లాక్కుంటారు..కాని మీడియా ఈ వార్తలను రాయదు. ఇందుకు కారణం ఉంది. ఈ మీడియా కంపెనీలలో ఆదివాసీలు లేరు అని రాహుల్ ఆరోపించారు. దేశంలోని ప్రభుత్వాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారని ఆయన చెప్పారు. బ్జడెట్‌లను వారే పంపిణీ చేస్తారు. 90 మందిలో ఒకరే ఆదివాసీ. ముగ్గురు వెనుకబడిన తరగతులకు చెందిన వారు. దళిత వర్గాలకు చెందిన వారు ముగ్గురు. మీకు చెందిన వారు మీడియాలో కాని కార్పొరేట్ ప్రపంచంలో కాని లేరు. దీన్ని మార్చాలని మేము భావిస్తున్నాము. అందుకే కులగణన, ఆర్థిక సర్వే జరిపించాలని నిర్ణయించుకున్నాము అని రాహుల్ తెలిపారు. రైతులకు వారి పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తామని, రుణ మాఫీ చేస్తామని ఆయన వాగ్దానం చేశారు. తాము ఇస్తున్న హామీలు ఇవేనని, వీటితో మీ జీవితాలు మార్చివేస్తామని ఆయన ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల నాలుగవ దశలో మే 13న రత్లాంలో పోలింగ్ జరగనున్నది. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ కేంద్ర మంత్రి కాంతిలాల్ భూరియా పోటీ చేస్తుండగా బిజెపి తరఫున అనితా నగర్ సింగ్ చౌహాన్ పోటీ చేస్తున్నారు.

## కవితకు దక్కని ఊరట

(మొదటి తరువాయి)

చేసినప్పటికీ రెండింటినీ కోర్టు కొట్టేసింది. దీంతో కవితకు మరో బిగ్ షాక్ తగిలినట్టు అయ్యింది. కాగా.. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేయడానికి అధిష్టానం కవితను స్టార్ క్యాంపెయినర్‌గా నియమించిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని కోర్టుకు తెలియజేస్తూ.. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని చెప్పినప్పటికీ రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. మరోవైపు.. మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్-45 ప్రకారం బెయిల్ అర్హత ఉందన్న విషయాన్ని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఇదివరకే న్యాయస్థానం విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఇవాళ కవిత బెయిల్‌పై రౌస్ ఎవిన్యూ స్పెషల్ కోర్టు జడ్జి కావేరి బవేజా.. తిరస్కరిస్తూ తీర్పును వెలువరించారు. కాగా.. లిక్కర్ కేసులో మార్చి 15న కవితను ఈడి అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అలాగే తీహార్ జైల్లో ఉన్న ఆమెను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. గత నెల 22న రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరుగ్గా న్యాయమూర్తి కావేరీ బవేజా తొలుత మే-02కు తీర్పు రిజర్వు చేశారు. అయితే మే2న తీర్పు వస్తుందని అంతా భావించగా.. ఈడీ కేసులో బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే6కు రిజర్వ్ అయ్యింది. ఈ నేపథ్యంలో రెండు కేసుల్లో బెయిల్ పిటిషన్లపై తీర్పును మే 6న వెలువరిస్తామని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఒకవేళ కవితకు బెయిల్ లభిస్తే జ్యుడీషియల్ రిమాండ్ నుంచి మినహాయింపు లభిస్తుందని అందరూ భావించారు కానీ.. అదేమీ జరగలేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్‌కు దరఖాస్తు చేసుకోగా కోర్టు తిరస్కరిస్తూనే ఉన్నది. ఆ మధ్య తన కుమారుడికి పరీక్షలు ఉన్నాయని బెయిల్ మంజూరు చేయాలని కోరినప్పటికీ కోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని కోరగా కోర్టు తిరస్కరించింది.

## నేడు మూడోదశ పోలింగ్

(మొదటి తరువాయి)

బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో పాఠశాలలకు శెలవులు ప్రకటించి.. డాగ్ స్క్వాడ్‌తో అణువణువు గాలింపు చర్యలు చేపట్టారు. ఆ క్రమంలో ఇవి నకిలీవని తెలిసింది. అయినా రేపు ప్రధాని నరేంద్ర మోదీ అహ్మదాబాద్ నగరానికి వస్తుండడంతో.. భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇంకోవైపు గాంధీనగర్ నుంచి కేంద్రహోం శాఖ మంత్రి అమిత్ షా బరిలో దిగారు. ఆయన సైతం రేపు.. తన ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ మూడో దశలో మొత్తం 12 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లోని మొత్తం 95 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ దశలో మొత్తం 1,351 మంది అభ్యర్థులు బరిలో దిగారు. నరేంద్ర మోదీ.. వారణాసి లోక్‌సభ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఆ క్రమంలో మే 13న వారణాసిలో ప్రధాని.. తన నామినేషన్ వేయనున్నారు. అనంతరం వారణాసిలోని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత వారణాసిలో రోడ్ షోలో ప్రధాని పాల్గొనున్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే ఎపిలో అభివృద్ధి సాధ్యం

(మొదటి తరువాయి)

సోమవారం రాజమండ్రిలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ.. నా ఆంధ్రా కుటుంబ సభ్యులకు నమస్కారాలంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ నేలపై నుంచే సరికొత్త చరిత్రను లిఖించబోతున్నామన్నారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. మే 13వ తేదీన ఏపీలో కొత్త ఆధ్యాయం మొదలు కాబోతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీని ప్రజలు పూర్తిగా తిరస్కరిస్తారని చెప్పారు. ఈ వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి గతి తప్పిందని.. ఇంకా చెప్పాలంటే ఈ వైసీపీ ప్రభుత్వం తిరోగమనం బాట పట్టించిందని ప్రధాని మోదీ విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనత ఈ వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు. ఏపీలో మద్యనిషేధమని చెప్పి ఈ వైసీపీ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అలా అధికారంలోకి వచ్చి.. అనంతరం మద్యం సిండికెట్‌గా తయారయ్యారని విమర్శించారు. ఈ వైసీపీ ప్రభుత్వంలో అవినీతి జెట్ స్పీడ్‌లో పరిగెత్తిందన్నారు. మూడు రాజధానులు చేస్తామని.. ఒక్కటి కూడా నిర్మించలేదని తెలిపారు. అయితే మూడు రాజధానుల పేరుతో వైసీపీ లూటీ చేసిందని మోదీ ఆరోపించారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ఆర్థిక నిర్వహణ తెలియదన్నారు. అయితే వైసీపీకి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ మాత్రం అంతగా తెలియదని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర ఖజానాను ఈ వైసీపీ ప్రభుత్వం ఖాళీ చేసిందని మండిపడ్డారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు ఇవ్వాలని కేంద్రం భావించిందని.. కానీ కేంద్ర నిధులను ఈ వైసీపీ సర్కారు అందుకో లేకపోయిందన్నారు. పోలవరానికి కేంద్రం రూ.15 వేల కోట్లు ఇచ్చిందని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. అయితే ఈ వైసీపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. మోదీ గ్యారెంటీ.. బాబు నాయకత్వం, పవన్ విశ్వాసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అవసరమని ఈ సందర్భంగా ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిభావంతులైన యువతకు నెలవని మోదీ అభివర్ణించారు. అలాంటి రాష్ట్రంలో వైసీపీ పాలనలో అభివృద్ధి సున్నా.. అవినీతి మాత్రం వంద శాతమని మోదీ చమత్కరించారు. ఆంధప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే.. డబుల్ ఇంజిన్ సర్కార్ అవసరమన్నారు. కేంద్ర ప్రాజెక్టులను సైతం ఈ వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఇక కాంగ్రెస్ పార్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా సూచించారు. కాంగ్రెస్ పార్టీ తన 10 ఏళ్ల పాలనలో దేశాన్ని అథోగతి పాలు చేసిందని మోదీ గుర్తు చేశారు. అయితే ఈడీ ఈడీ అంటూ ఇండియా కూటమి ఒకటే గగ్గోలు పెడుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద గుట్టల కొద్దీ నగదు బయట పడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద దొరికిన నగదును మిషన్లు సైతం లెక్క పెట్ట లేకపోతున్నా యన్నారు. ఇక జార్ఖండ్‌లోని కాంగ్రెస్ పార్టీ నేతల వద్ద కట్టలకొద్దీ నగదు దొరికిందని మోదీ తెలిపారు.

# కరీంనగర్‌లో కాంగ్రెస్ పోటీయే కాదు

(మొదటి తరువాయి)

2014 లో ఎన్నో హామీలు ఇచ్చి గ్దదెనెక్కిండు. అదే ఏడాది బీఆర్ఎస్ కూడా అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో ఏం పనులు చేసినవ్ అని అడిగితే సాయంత్రం దాకా లెక్క చెబుతా. రైతులు, నేతన్నలు, వృద్ధులకు చేసిన మంచి పనులు?అభివృద్ధి పనులు ఎన్నో చేసినం అని చెబుతా. మరి బీజేపోళ్లకు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పు బండి సంజయ్. ఒక్క పైసా పని చేయకుండా మేము గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసిండు. వాటికి కూడా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్, కొండ పోచమ్మ సాగర్ అని దేవుళ్ల పేరు పెట్టిండు. మిడ్ మానేరులో సముద్రాన్ని తెచ్చినట్టు నీళ్లతో నింపిండు. మరి దేవుళ్లకు ఇంత సేవ చేసిన కేసీఆర్‌కు ఓటు వేయాల్నా? వద్దా? అనేది ఆలోచించుకోవాలని కేటీఆర్ సూచించారు. ల్గ÷తుల ఆదాయం డబుల్, ప్రతి ఇంటికి నల్లా, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, బు÷-లలెట్ ట్రైన్, రూ. 15 లక్షలు అన్నాడు మోడీ. ఒక్కటన్నా అయ్యిందా? అదే కేసీఆర్ సిరిసిల్ల, కరీంనగర్ పరిధిలో ఎన్నో పనులు చేసిండు. మరి ఏమీ చేయని మోడీకి ఓటు వేద్దామా? చిన్న చిన్న కారణాలతో కేసీఆర్‌కు ఓటు వేయకుండా ఉందామా? మోడీ ఈ దేశానికి చేసిన అతి పెద్ద మోసం?మొత్తం ధరలు పెంచటం. మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్. ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసినవంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ. పద్నాలుగున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. నేను చెప్పింది తప్పని బండి సంజయ్ నిరూపిస్తే నా రాజీనామా ఆయన చేతిలో పెడతా అని కేటీఆర్ సవాల్ విసిరారు.

# ఎన్నికలయ్యాక ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు

(మొదటి తరువాయి)

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోస్తారని శుభవార్త చెప్పారు. గత ప్రభుత్వంలో ఆసరా పింఛన్లు 20వ తేదీన వచ్చేవని, కాంగ్రెస్ ప్రభుత్వంలో చేయూత పెన్షన్లు మొదటి వారంలోనే వృద్ధులు, వికలాంగుల బ్యాంకు ఖాతాల్లో జమవుతున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ కు వేసే ఓటు వృథా అని, ఆ పార్టీ అక్కడ లేదు, ఇక్కడ లేదు కానీ గులాబీ శ్రేణులు ఓట్లు ఎందుకు అడుగుతున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ పార్లమెంటు ఎన్నికలు మనందరి భవిష్యత్తుకు సంబంధించినవని, బిజెపి వల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందన్నారు. ఇది చాలా చిన్నదిగానే కనిపించొచ్చు... కానీ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడితే మన ప్రాథమిక హక్కులు కోల్పోతాం అన్నారు. రేపు ప్రజాస్వామ్యం లేకపోతే నాయకులు గ్రామాలకు రారు, ఓట్లు అడగరు, నియంత పాలన కొనసాగుతుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే ఇందిరమ్మ ఇళ్ళకు ముగ్గులు పోస్తామన్నారు. మధిర నియోజకవర్గము చింతకాని మండల కేంద్రం కార్నర్ మీటింగ్ లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని అన్నారు. దేశ సంపద, వనరులు ఈ ప్రాంతం వారికే చెందాలనే లక్ష్యంతో రాహుల్ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. దేశ సంపదను ప్రధాని మోదీ తన మిత్రులైన అంబానీ, అదానీ, బడా వ్యాపారులకు దోచి పెడతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. న దేశానికి స్వాతంత్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని నిర్మించింది, రిజర్వేషన్లు తెచ్చింది, బ్యాంకుల జాతీయకరణ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలే అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టాలంటే, మన దేశ ఆస్తులు, వనరులు రక్షించుకోవాలంటే ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య హోరాహోరీ ఉండేది. ఇప్పుడు మూడు పార్టీలు ఏకమయ్యాయి, తెలుగు తమ్ముళ్లు మద్దతు సైతం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మరో పార్టీ లేదన్నారు. ఎన్నికల్లో అన్ని ఓట్లు ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థికి పడాలన్నారు.

## పంటనష్టపోయిన రైతులకు పరిహారం

(మొదటి తరువాయి)

రూ. 15.81 కోట్ల నిధులు విడుదల చేసింది ప్రభుత్వం. కాగా, రాష్ట్రంలో అత్యధికంగా కామారెడ్డిలో 10,000 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇకపోతే తెలంగాణలో రైతులకు ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసింది. ఐదు ఎకరాలు పైబడిన రైతులు అందరికీ ఈ నిధులు జమ అయినట్లుగా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. యాసంగి సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధులను మే 6 నుంచి రైతుల అకౌంట్లలో జమ చేస్తామని ప్రభుత్వం ఇంతకుముందే ప్రకటించింది. 3 రోజులపాటు 39 లక్షల ఎకరాలకు నిధులు పంపిణీ జరగనుంది. ఇందుకోసం ప్రభుత్వం రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అంచనా. రైతు భరోసాను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధుగా పిలిచేవారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులను సకాలంలో రైతులకు జమ చేయలేదని బీఆర్ఎస్ కీలక నేతలు ఇటీవలి ఎన్నికల ప్రచారంలో తరచూ ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కొద్ది రోజుల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఆ నిధులను డిసెంబరులోనే జమ చేయడం మొదలుపెట్టామని.. మొత్తం 69 లక్షల మంది రైతులకు గాను ఇప్పటివరకు 65 లక్షల మందికి అందించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన 4 లక్షల మంది ఖాతాల్లోకి మే 9వ తేదీలోపు రైతు భరోసా నిధులను వేస్తామని చెప్పారు.

## కెసిఆర్‌ను అవమానిస్తే మెదక్‌ను అవమానించినట్లే

(మొదటి తరువాయి)

పదేండ్లు పాలించిన బీజేపే ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పట్లేదు. 5 నెలల తన పాలనలో ఏం జరిగిందో రేవంత్ రెడ్డి కూడా చెప్పడం లేదు. తెలంగాణ ఏడు మండలాలను ఏపీలో కలిపేందుకు సహకరించిన బీజేపీకి కూడా గుణపాఠం నేర్పాలి. రాహుల్ గాంధీ ఆరు గ్యారెంటీలు అమలు అవుతున్నాయని చెప్పాడు. అవి అమలవుతున్న గ్రామాల్లోనే కాంగ్రెస్ వాళ్లు ఓట్లు అడగండి. అమలుకాని చోట ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయండి. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చినందకు కాంగ్రెస్ అధిష్టానం క్షమాపణ చెప్పాలి. వంద రోజుల్లో అమలు చేస్తామంటూ కాంగ్రెస్ రాసిచ్చిన బాండ్ పేపర్లు బౌన్స్ అయ్యాయని హరీశ్‌రావు తెలిపారు. మెదక్ జిల్లా ముద్దుబిడ్డ కేసీఆర్ ఉద్యమాన్ని మెదక్ నుండే ప్రారంభించారు. రాష్ట్రమంతా ఉద్యమం చేపట్టారు. ఓటుతో కాంగ్రెస్, బీజేపీలకు మెదక్ ప్రజలు గుణపాఠం చెబుతారు. బీజేపీ 10 సంవత్సరాల పాలనలో ఆదానీ, అంబానీలకు మేలు చేసింది తప్ప పేదవాడికి చేసిందేమీ లేదు. మెదక్, సంగారెడ్డి, సిద్దిపేటలను జిల్లాలుగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసింది కేసీఆర్. కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే మన జిల్లాను మనం పోగొట్టుకోవడమే.

# మడత భాస్కర్ రచించిన నానీల కమ్మలు పుస్తక ఆవిష్కరణ

**తరంగాలు /సంగెం**

నానీల కమ్మలు పుస్తక ఆవిష్కరణ మహోత్సవం హనుమకొండలోని పి ఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీనివాస్ వ్యవహరించగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం రఘు హాజరై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో నిరుపేద గౌడ కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మడత చంద్రమౌళి లక్ష్మీల దంపతుల కుమారుడు డాక్టర్ మడత భాస్కర్ కవిగా, రచయితగా, ఉపాధ్యాయునిగా ఎన్నో రచనలు చేసి నాణీల కమ్మలు పుస్తక ఆవిష్కరణ అంకితోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. సాధారణంగా ఒక వక్త కొన్ని వందల మందిని, ఒక గాయకుడు కొన్ని వేల మందిని మెప్పించగా ఒక కవి కి కొన్ని కోట్ల మంది ప్రజలను మెప్పించే శక్తి ఉందని అన్నారు. మారుతున్న కాలానికి తన రచన సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోటీ తత్వాన్ని అలవర్చుకుని సమాజాన్ని పునర్నిర్మించడంలో తన వంతు పాత్ర పోషిస్తున్న మడత భాస్కర్ ను సభాముఖంగా అభినందించారు. ఈ మధ్యకాలంలో వచ్చిన నానీల రచనల్లో టాప్ 20 లో నాణేల కమ్మలు నిలుస్తుందని కొనియాడారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన మల్లిక్ సినీ, టీవీ, సహస్రగేయ రచయిత మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని సినిమాల్లో టీవీల్లో ఎన్నో పాటలు రాసిన నానీల కమ్మలు లాంటి రచనలు చూడడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కవిత్వాలు రాయడం అంటే ఎంతో ఓపిక ఉండాలని ఆ ఓపిక డాక్టర్ మడత భాస్కర్ లో చూశానని, సమాజానికి తన వంతు సాయంగా సమాజంలో మార్పు తీసుకురావాలని



దానికి అనుగుణంగా తన రచనలు ఉన్నాయని అన్నారు. ప్రత్యేక అతిథి నెల్లుట్ల రమాదేవి కవయిత్రి కార్టూనిస్ట్ మాట్లాడుతూ ఈరోజుల్లో మీ పిల్లలకు పుట్టినరోజు బహుమతిగా సెల్ఫోన్లను, గిఫ్టులను కాకుండా నానీల కమ్మలు లాంటి పుస్తకాలు ఇచ్చినట్లయితే వారి జీవితాలు ఎంతో బాగుపడతాయని, వారు సమాజానికి ఉపయోగపడతారని అన్నారు. సాంప్రదాయాలు అంతరిస్తున్న రోజుల్లో ఇలాంటి రచనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. సభ్యతతో కూడిన చదువు సంస్కారం తో ఉన్న చదువులు చెప్పే గురువులు సమాజంలో ఉన్నంతవరకు సమాజం ముందుకు సాగుతుందన్నారు. అలాంటి కోవకే చెందిన డాక్టర్ మడత భాస్కర్ ఇలాంటి రచనలు ఎన్నో మునుముందు రాసి సమాజానికి అందించాలన్నారు. గౌరవ అతిథి డాక్టర్ పంతంగి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ మడత భాస్కర్ నా శిష్యుడైనందుకు ఎంతో గర్వపడుతున్నానన్నారు. భాస్కర్లో కవి ఉన్నడని నా దగ్గర చదువుకున్నప్పుడు నేను గుర్తించలేకపోయాను అన్నాడు. భాస్కర్ నా శిష్యుడుగా చెప్పుకోవడం నాకెంతో గర్వంగా ఉందన్నారు. నానీల కమ్మలు పుస్తక రచయిత డాక్టర్ మడత భాస్కర్ మాట్లాడుతూ పుస్తక ఆవిష్కరణ మహోత్సవానికి హాజరైన అతిథులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ విలువైనటువంటి సమయాన్ని నాకు కేటాయించి నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన అందరికీ సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. మీ అందరి సహకారం ఉంటే మునుముందు ఇలాంటి పుస్తకాలు ఎన్నో రాస్తానని అందుకు అందరు సహకరించాలని సభాముఖంగా అందరిని కోరారు. ఈ కార్యక్రమంలో పుస్తక సమీక్షకులు అవుసుల భాను ప్రకాష్, పుస్తక ప్రచురణ కర్త నేతల స్వామి, ఆత్మీయ

# ఆన్‌లైన్ ట్రేడింగ్ సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలి

## –పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

పెట్టుబడులు–అధిక లాభాలు, ఆన్‌లైన్ ట్రేడింగ్ ముసుగులో సైబర్ కేటుగాళ్లు వేసే వలలో పడి మోసపోవద్దని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఇటీవల ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట లక్షల రూపాయలు పైగా మోసపోయానని పలువురు సైబర్‌క్రైమ్ పోలీసు స్టేషన్లలో చేస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అపరిచిత లింక్‌లు, వెబ్‌సైట్లు, అప్లికేషన్స్, మెసేజ్ లను నమ్మకూడదని తెలిపారు. ఈ తరహా సైబర్ మోసానికి గురైతే (సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్) వెంటనే 1930కి కాల్ చేయడం లేదా cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలని పెర్కొన్నారు. పార్ట్ టైమ్ జాబ్స్ పేరుతో టాస్క్‌లు పూర్తి చేస్తే డబ్బులు ఇస్తామంటూ నమ్మబలుకుతున్నారు. ఈ విధానంలో తొలుత కొంత మొత్తాన్ని పెట్టి, ఏదైనా టాస్క్ చేయమని చెబుతారు. అది కూడా వీడియోకు లైక్ చేయడం లేదా వాట్సప్, ఇన్‌స్టాలో ఏదైనా అకౌంట్‌ను ఫాలో చేయడం లాంటి



సింపుల్ టాస్క్‌లు ఉంటాయి. దీంతో ప్రజలు దీనికి త్వరగా ఆకర్షితులవుతున్నారు. మొదటి డబ్బులు ఇచ్చినట్లే ఇచ్చి, భారీగా పెట్టుబడి పెట్టిస్తారు. తీరా చివరికి మొండి చేయి చూపిస్తారు. కాబట్టి ఇలాంటి పార్ట్ టైమ్ జాబ్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అదేవిధంగా క్రిప్టో కరెన్సీ , ఇంటర్నేషనల్ కంపెనీలో ట్రేడింగ్ లో లాభాలు పొందవచ్చని సైబర్ నేరగాళ్లు వెబ్‌సైట్, అప్లికేషన్స్ ద్వారా బాధితులకు మెసేజ్ చేస్తారు. ముందుగా నిందితులు బాధితుడి ఖాతాలో రూ. 10 వేలు జమచేసి పెట్టుబడి పెట్టాలని సూచిస్తారు. తద్వారా లాభాలు వచ్చేలా చేస్తారు. ఇది నమ్మిన బాధితులు సొంత డబ్బులను భారీగా పెట్టుబడి పెట్టి. వాటి లాభాలు విత్‌డ్రా చేసుకునేందుకు ప్రయత్నిస్తే.. లాభం ఎంత వచ్చిందో అంత మొత్తం ఇన్వెస్ట్ చేయాలని నేరగాళ్లు సూచిస్తూ మోసం చేస్తున్నారని, ఇలాంటి లింకులు, మెసేజ్ లకు స్పందించి మోసపోవద్దని సూచించారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడమే మా ధ్యేయం

## –ఈ దేశ నిరుద్యోగ యువతకు ఏట రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మోసం చేసిన నరేంద్ర మోడీ...టిపిసిసి సభ్యులు గుగులోతు దసురు నాయక్

**తరంగాలు/కేసముద్రం/**

సోమవారం కాట్రపల్లి గ్రామంలోని గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కొరకై ఓటర్లను అభ్యర్థించడం కొరకు గడపగడప తిరుగుతూ ప్రచారం చేసినకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా దసురు నాయక్ మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న నిరుద్యోగ యువతకు ప్రధాని నరేంద్ర మోడీ ఏట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగ యువతను మోసం చేస్తూ ఈ పది ఏళ్ల



పాలనలో ఏ ఒక్క నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా ఈ దేశంలో ఉన్న ఎల్ ఐ సి ఎయిర్ ఇండియా విమాన రైల్వే లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఈ దేశ ,నిరుద్యోగ యువతకు , అన్యాయం చేస్తూ అదాని అంబానీ లాంటి ధనికులకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఈ దేశ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించని మోడీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని , వారు విమర్శించారు. అందుకే ఈ దేశానికి రాహుల్ గాంధీ నీ ప్రధాని చేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ ను అత్యంత భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని గతంలో మంత్రిగా చేసి మన నియోజకవర్గానికి అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. మరల ఎంపీగా గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి పేద ప్రజలకు అండగా నిలుస్తారని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

# జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

జానయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలో ఈరోజు మజ్జిగ పంపిణీ మరియు త్రాగునీటి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి సహకరించిన వారు రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఉద్యోగి హుస్సేన్ మరియు కొలిమి పని చేస్తూ జీవనం సాగించే ఇరాపురి రామకృష్ణ సహకారంతో ఈ రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనునిత్యం ప్రజల కోసం ఏదో ఒక విధంగా సహాయపడుతున్న ఫౌండేషన్ అధ్యక్షులు మున్నీర్ ని పలువురు ప్రశంసించారు ఈరోజు ఈ కార్యక్రమంలో పోగుల సందీప్, రామకృష్ణ, హుస్సేన్, యాదగిరి, పాపయ్య ,శ్రీనివాస్ రెడ్డి, అఖిల్ షాహిద్, చరణ్ సాయి విక్రమ్, శ్రీను, పేరోజా, అంజూమ్, శైలజ, రషీద్, శివ తదితరులు పాల్గొన్నారు

# మా మామగారు మాటిచ్చారంటే.. శాసనమే

## –సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

మా మామయ్య రఘురాం రెడ్డి చాలా పట్టుదల గలవారు. ఏదైనా పని మొదలుపెట్టారంటే.. వంద శాతం దానిని పూర్తి చేస్తారు. ఆయన మాటిచ్చారంటే అది..కచ్చితంగా అవుతుంది" అని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి పెద్దకోడలు, సినీ హీరో విక్టరీ వెంకటేష్ తనయ ఆశ్రిత అన్నారు. సోమవారం నగరంలోని ప్రసాద్ హైట్స్



రెసిడెన్సీ అసోసియేషన్ సమావేశానికి హాజరై.. మాట్లాడారు. నిత్యం ప్రజా సేవ చేయాలని మామయ్య ఆలోచిస్తున్నారని అందరూ ఓటు వేసి మెజారిటీ అందించాలని కోరారు

# ప్రజల మనిషి నామ

## –అభివృద్ధి ప్రదాతకే మా ఓటు : ఓటర్లు
## –నామ గళం టీవీలో చూశాం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం వీడియోస్ కాలనీ, గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో బీఆర్ ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కుమారులు నామ పృధ్వీ తేజ, నామ భవ్య తేజ, నామ సాయిరాం ఎన్నికల ప్రచారం,ఎప్పుడూ ప్రజల కోసం పరితపించే నాయకుడు నామ నాగేశ్వరరావు అని, ఆయన గెలిస్తేనే ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కుమారులు నామ పృధ్వీ తేజ, నామ భవ్య తేజ , నామ సాయిరాం పేర్కొన్నారు. నామ విజయాన్ని కాంక్షిస్తూ వారు సోమవారం ఖమ్మంలోని వీడియోస్ కాలనీ , గొల్లగూడెం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి నామ గురించి వివరించి ఓట్లు అభ్యర్దించగా ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఖచ్చితంగా అభివృద్ధి ప్రదాత నామకే ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం విశేషం. నామ ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ధారాళంగా మాట్లాడం టీవీ లో చూశామని,పనితనం గురించి మాకు బాగా తెలుసని చెప్పారు. నామకే మా ఓటు వేస్తామని ఓటర్లు చెప్పడం గమనార్హం.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు , జిల్లా మైనార్టీ నాయకులు తాజుద్దీన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులందరికీ అండగా ఉంటాం

-రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి
-మహిళా కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం లో మంత్రి పొంగులేటి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

రాష్ట్రంలోని ఆడపడుచులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అన్ని రకాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి ప్రసంగించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ నా అక్క చెల్లెళ్ల కోసం అందజేస్తున్నామని అన్నారు. బీజేపీ మతం, ప్రాంత విద్వేషాలు రెచ్చగొడుతోందని విమర్శించారు. రాముడి పేరిట రాజకీయాలు మొదలెట్టిందని తెలిపారు. రాజ్యాంగం మనకు పవిత్ర గ్రంథం మూడోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కుటిలయత్నం చేస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ముస్లిం, హిందూ, క్రైస్తవులకు మూడు పవిత్ర గ్రంథాలు ఉన్నట్లుగానే భారత ప్రజలందరికీ రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథంగా ఉందని అన్నారు. మళ్లీ బీజేపీ ప్రభుత్వం వస్తే.. నియంత పాలన ఉంటుందని అన్నారు. అందరూ హస్తం గుర్తుపై ఓటేసి రఘురాం రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. అలాగే..భారత ప్రధానిగా రాహుల్ గాంధీ ఎంపికలో మన రఘురాం రెడ్డి పాత్ర ఉండేలా విజయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండుటెండను సైతం లెక్క చేయని తాండ్ర

-ఉత్సాహంగా సాగుతున్న పాల్వంచ రోడ్ షో



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో**

పాల్వంచలోని మెయిన్ రోడ్ దమ్మపేట కూడలి నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కేటిపిఎస్ నుండి శాస్త్రి రోడ్డు వైపు సాగుతున్న బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు రోడ్ షో ఎండను కూడా లెక్కచేయకుండా కొనసాగింది. రోడ్ షోకి భారీగా బిజెపి శ్రేణులు హాజరయ్యారు. అడుగడుగునా పూల వర్షంతో,పూల మాలలతో ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు మన ఖమ్మం మనమే అభివృద్ధి చేసుకుందాం.దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలాన్ని ఏం అభివృద్ధి చేశారు. గతంలో నేను చదువుకున్న రోజుల్లో పాల్వంచ ఒక వెలుగు వెలిగింది.ఇప్పుడు కేటీపీఎస్ వెలవెల పోతుంది.ఒక్క కొత్త ఇండస్ట్రీ రాలేదు విద్యా వైద్యం వంటి కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదన్నారు.

# ఎంపి అభ్యర్థిని మాలోత్ కవిత ని భారీ మెజారిటీతో గెలిపించండి....

-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు....



**తరంగాలు ప్రతినిధి/వెంకటాపురం**

మే 13వ తారీఖున జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో మహాబాద్ ఎంపీ అభ్యర్థిని మాలోత్ కవిత ని భారీ మెజారిటీతో గెలిపించాలని బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంప రాంబాబు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం మండల పరిధిలోని ఆలుబాక పంచాయితీ లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండోసారి కూడా భారీ మెజార్టీతో ఎంపీ కవిత గెలుస్తుంది అని అన్నారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు ముస్తఫా, మాజీ సర్పంచ్ పి ఆదిలక్ష్మి., మాజీ ఉప సర్పంచ్ సమ్మక్క నరసింహారావు, సుంకర చంటి, తాటి నాగేంద్ర కుమార్ , లాలయ్య, టిఆర్ఎస్ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకూ మీతోనే నేను

-నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలదే
-ప్రజలకే నా జీవితం అంకితం
-అజాత శత్రువు నామ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా**

ముదిగొండ రోడ్డు షోలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, తాతా మధు, లింగాల కమలరాజు, కొండబాల కోటేశ్వరరావు పాల్గొన్నారు.కార్యకర్తలే దిశా నిర్దేశకులు వారి ఆశీస్సులు..ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అద్భుత విజయంతో చరిత్ర తిరగ రాయబోతున్నామని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముదిగొండ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నామ నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మ రథం పట్టి, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు వారి సేవకే నా జీవితం అంకితం 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నా. వారి మధ్యలో ఉంటూ వారి సేవే పరమావధిగా పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు.తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నానని, అలాగే తనను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ జిల్లా రైతు బిడ్డను పిలిస్తే పలుకుతాను...24 గంటలు నా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా, జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. రైతు కు అండగా ఉండి,కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పోరాడి, తిప్పి కొట్టానని చెప్పారు.తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఓటు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ వారిని ప్రజలు హామీల పై నిలదీయాలని, ఎందుకు మోసం చేశారో చెప్పాలని గర్జించాలని నామ అన్నారు.ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామ అని, ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెట్పీ చైర్మన్ లింగాల కమలరాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, దుర్గ, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య అధికారి ఆకస్మిక తనిఖీలు



**తరంగాలు/కేసముద్రం/**

సోమవారం మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి భాయి తీగాలవేణి పి హెచ్ సి మరియు కేసముద్రం పి హెచ్ సి.ని ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రికార్డులను రిపోర్టులను పరిశీలించడం జరిగింది. ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉండి ఆస్పత్రికి వచ్చిన ప్రజలకు తగిన వైద్యము సలహాలు ఇవ్వాల్సిందిగా ఆదేశించినైనది. అలాగే ఈ వేసవికాలంలో కావలసిన మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమ కావేటి మంగమ్మ ఇంచార్జ్ డి పి హెచ్ ఎన్ ఓ పాల్గొన్నారు.

# బీజేపీ తెలంగాణ కు చేసింది ఏమి లేదు

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్

**తరంగాలు /డోర్నకల్**



గత పదేళ్లలో బిజెపి తెలంగాణకు చేసింది ఏమీ లేదని ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ అన్నారు. డోర్నకల్ మండలం లో అమ్మ పాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బిజెపి ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని పేదల ఖాతాలో రు 15 లక్షలు వేస్తామని చెప్పి 15 పైసలు కూడా వేయలేదని మండి పడ్డారు. పార్లమెంట్ ఎన్నికలలో బలరాం నాయక్ భారీ మెజార్టీ తో గెలిపించాలని అన్నారు.

# కబ్జా కోరల్లో మన్నెకుంట చెరువు

-అర్పణపల్లి మన్నెకుంటచెరువు మతాలాబ్... తేలేది ఎన్నడు...?
- రెవిన్యూ అధికారుల అండతోనే మన్నెకుంట కబ్జా... గ్రామస్తుల ఆరోపణ
-వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతున్న వైనం...!
-అక్రమంగా చెరువు శిఖరములో 100మెగా వాట్ల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నిర్మాణం
-అనుమతులు ఒక చోట తవ్వేది ఒక చోట
-ఎఫ్ టి ఎల్, భాపర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు





**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామ శివారులో ఉన్న స్టోన్ క్రషర్ మిల్లు కు పక్కనే ఉన్న మన్నెకుంట చెరువు ను రెవిన్యూ అధికారుల అండతోనే కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపణ, ఆక్రమణదారులు ఇష్టనుసారంగా అక్రమంగా రెవిన్యూ భూమిలో, చెరువు శిఖరము ఎఫ్ టి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్ ), భాపర్ జోన్ పరిధిలో నియమ నిబంధనలకు విరుదంగా తవ్వకాలు చేస్తున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. మూడు నెలల గడుస్తున్న కేసముద్రం రెవిన్యూ అధికారుల్లో చలనం లేకుండా నిమ్మకు నీరెత్త నట్టు రెవెన్యూ మరియు విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని....స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం కు వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. అధికారుల అండదండలోతేనె చెరువు శిఖము ను కబ్జా చేస్తున్నారని ఆరోపణాలు వినిపిస్తున్నాయని గ్రామస్తులు భావిస్తున్నారు. భారీ రింగ్ బ్లాస్టింగ్ తో గ్రామ ప్రజలను బ్రయబ్రాంతులకు గురి చేస్తున్నారని చుట్టుపక్కల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల వ్యవసాయ బావులు కూలిపోతున్నాయని ఇళ్ల కు బిటలు వారుతున్నాయని రైతులు లక్షల్లో నష్టపోతున్నారని గతంలో నష్టపోయిన రైతులు ఆరోపిస్తున్నారు. ఈ చెరువు శిఖము ను పరిశీలిన చేసిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఇరిగేషన్ సబ్ డివిజన్ -2 అధికారి కేసముద్రం తహసీల్దార్ కు వాల్టా యాక్ట్ 2002ప్రకారం క్రషర్ మిల్లు పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని 9 నెలల క్రితం ఆదేశాలు జారీ చేసిన రెవిన్యూ అధికారులు స్పందించడం లేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజన్ అధికారులు స్పందించి మన్నెకుంట చెరువు కబ్జా చేసిన(క్రషర్) కంకర మిల్లు పై చర్యలు తీసుకోవాలాని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# డోర్నకల్ మాజీ బి ఆర్.ఎస్ నేత నున్న రమణ కాంగ్రెస్ లోకి...?

-కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రమణ మొగ్గు
-బారులు తీరుతున్న రమణ మద్దతుదారులు
-ఎంపీటీసీలు, సర్పంచ్ లు, గ్రామ అధ్యక్షుల, సీనియర్ నాయకుల భారీ చేరికలకు సిద్ధం...
-రేపు దివంగత తాల్లూరి బాబు సతీమణి ఆశీర్వాదం తీసుకోనున్న రమణ
-డోర్నకల్ రాజకీయ, ప్రజా ప్రాతినిధ్య వారసుడుగా గంగాధర్



**తరంగాలు /డోర్నకల్**

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు నున్న రమణ ఆ పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో డోర్నకల్ నియోజకవర్గంలోని ఆయన మద్దతుదారులు మేము సైతం మీ వెంటే అంటూ అయన నివాసం ఉయ్యాలవాడ వద్ద బారులు తీరారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, హరీష్ రావులు తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని ఆశలు చూపి రెండు కోట్ల రూపాయలు తీసుకొని ఎమ్మెల్సీ సీట్ ఇవ్వకుండా మోసం చేశారని సంచలన ఆరోపణలు చేసిన నున్న రమణ అనూహ్య రాజకీయ పరిణామాల నేపథ్యంలో బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో నియోజకవర్గ కీలక నేత అయిన రమణ పార్టీని వీడిపోవడంపై మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత ఖంగు తిన్నారు. ప్రస్తుతం బి.ఆర్.ఎస్ పార్టీలో ప్రత్యామ్నాయ కీలక నేత లేకపోవడంతో కింద స్థాయి కార్యకర్తలను మచ్చిక చేసుకొనే పనిలో రెడ్యానాయక్, మాలోత్ కవితలు ఉండిపోయారు. అయినప్పటికీ బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసిన నున్న రమణ వెంటే తాము అన్నట్లు సీనియర్ నాయకులు, గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచ్ లు, ప్రస్తుత ఎంపీటీసీలు నిన్న, ఈరోజు ఆయన నివాసం అయిన ఉయ్యాలవాడకు వచ్చి తమ మద్దతును ప్రకటించారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన రమణ ఏ పార్టీలో చేరకపోవడంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు తమ, తమ పార్టీలో చేరాలని ఆయనను ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిసింది. సీనియర్ నాయకుడు, ఈ ప్రాంతం అభివృద్ధి పట్ల అవగాహన కల్గిన ఉండి, ఆర్థిక, అంగ బలం ఉన్న నేత రమణ కావడంతో ఆయా ప్రధాన రాజకీయ పార్టీల నేతలు తమ పార్టీలో చేరాలని కోరుతున్నారు. కాగా నున్న రమణ ఇంకా ఏ నిర్ణయానికి రాలేకపోవడతో డోర్నకల్ మండలంలో రాజకీయ ఉత్కంట నెలకొంది. తను రాజీనామా చేసినప్పటికీ నుండి ఆయన వెంటే ఉండి రాజకీయ పావులు కదుపుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి డి. వై. గిరి నున్న రమణను కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేం నరేందర్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి ప్రస్తుత ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా. రామ చంద్రు నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు మూడ్ బాలు చౌహాన్, గొడుగు శ్రీనివాస్ ద్వారా ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రమణ మొగ్గు చూపే విదంగా స్థానిక డోర్నకల్ కాంగ్రెస్ నాయకులు ఆహ్వానం పలుకుతుండగా రెట్టింపు ఉత్సాహంతో బి.ఆర్.ఎస్ డోర్నకల్ శ్రేణులు సైతం నున్న రమణ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం అవుతున్నారు.

**చేరికపై కీ నీడలు....**

**వ్యక్తిగత వైరం తెరపైకి...మా కుటుంబ వ్యవహారం సరి చేసుకునేందుకు ఇరువర్గాలు ఓకే**

నున్న రమణ కాంగ్రెస్ పార్టీలో చేరికపై ముందుగానే వ్యూహం సందించిన కాంగ్రెస్ నేత డి. వై. గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. రామచంద్రు నాయక్ అనుమతితో ప్రభుత్వ అధికార ప్రతినిధి వేం నరేందర్ రెడ్డి, ప్రస్తుత ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ లకు ఉప్పందించినప్పటికి స్థానిక బంధువుల వ్యతిరేకతను గమనించిన ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ రమణ చేరికపై పునరాలోచనలో పడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాపితంగా చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ డోర్నకల్ మండలంలోని కొందరు రమణ చేరికపై కొందరు లేవదీసిన అభ్యంతరం రమణ మద్దతు దారులు చేరిక ఆలస్యం అవడం పార్టీకి నష్టం అంటూ స్థానిక కాంగ్రెస్ నాయకులు రమణను చేర్చుకోవాలి తెగేసి చెపుతున్నారు. కొందరు నాయకులు నున్న రమణ కాంగ్రెస్ పార్టీ చేరిక విషయం ఎందుకు గుట్టుగా అడ్డుకుంటున్నారో తెలియాల్సి ఉంది. నున్న రమణ కాంగ్రెస్ పార్టీ చేరికకు సిద్ధం అయి బి. ఆర్. ఎస్ కి రాజీనామా చేసి కెసిఆర్ హరీష్ రావులకు సవాల్ విసిరి సంచలనం అయినప్పటికీ ఆయనను చేర్చుకోవడంలో ఆలస్యం చేయడం వెనుక రమణ బంధువులేనని తెలుస్తుంది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన రమణ సమీప బంధువులైన దివంగత తాల్లూరి బాబు తనయుడు గంగాధర్, తాల్లూరి హనుమలు రమణ వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యే డా.రామ చంద్రు నాయక్ చెపుతున్నారు. ఈ విషయంలో తొలుత అభ్యంతరం చెప్పిన తాల్లూరి బాబు వారసుడు గంగాధర్, హనుమాలతో పీసీసీ మాజీ అధికార ప్రతినిధిడి. వై. గిరి వారితో వేరు వేరుగా చర్చలు జరిపగా గంగాధర్ పూర్తి స్థాయిలో తన మేనమామ రమణకు మా కుటుంబానికి వ్యక్తిగత వైరం ఉన్న మాట వాస్తవమేనని, కొన్ని సమస్యలు పరిష్కారం అయితే తన మేనమామ రమణ కాంగ్రెస్ పార్టీలో చేరెందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. కాగా తాల్లూరి హనుమను సంప్రదించగా కొన్ని అభిప్రాయ బేధాలు తరాస్థాయిలో ఉన్నట్లు చెప్పి పార్టీలో చేరినప్పటికి యాక్టివ్ పాలిటిక్స్ లో రాజకీయ వారసుడిగా దివంగత తాల్లూరి బాబు తనయుడు గంగాధర్ కోసం మేము పని చేయాలని తను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అభ్యంతరం లేదని తాల్లూరి హనుమా అన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేం నరేందర్ రెడ్డి పార్టీలో చేర్చుకొనేందుకు స్థానిక ఎమ్మెల్యే డా. రామ చంద్రు నాయక్ కి అనుమతి ఇచ్చారు. అయినప్పటికీ రమణ చేరికపై తాల్లూరి గంగాధర్, హనుమలను రాజీ చేసి రమణను పార్టీలో చేర్పించుకోవడంలో స్థానిక ఎమ్మెల్యే రామ చంద్రు నాయక్ వేచి చూసే ధోరణిలో ఉన్నారు.

**తాల్లూరి బాబు సతీమణి ఆశీర్వాదం కోసం రమణ**

వ్యక్తి గత వైరం అని దివంగత తాల్లూరి బాబు వారసుల నుండి వస్తున్న అపవాదును చెరిపేసుకోనేందుకు బహిరంగగాను రమణ సిద్ధం అయ్యారు. స్వయాన తన అక్కను, మేన అల్లుడు గంగాధర్ ని వారి నివాసంలో కలిసి కుటుంబ వ్యవహారాలు అన్ని చర్చించుకొని కలిసి ఉండేందుకు తన అక్క ఆశీస్సులు తీసుకొనున్నాడు. రాజకీయ, ప్రజా ప్రాతినిధ్య ఉన్నత పదవుల్లో తాల్లూరి బాబు వారసుడిగా గంగాధర్ ను రమణ ప్రకటించే అవకాశం ఉంది.

**నున్న రమణ కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు పీసీసీకి దరఖాస్తు**

డోర్నకల్ నియోజకవర్గ మాజీ బి. ఆర్. ఎస్ నేత నున్న రమణ కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు ప్రాథమికంగా అందరు ముఖ్య నాయకులతో చర్చించిన తరువాత సోమవారం రోజున గాంధీ భవన్ లో చేరికల కమిటీకి నున్న రమణ తరపున పీసీసీ మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి దరఖాస్తు చేశారు. ఈ మేరకు కమిటీ చైర్మన్ జగ్గారెడ్డికి ఒక లేఖ రాశారు. రమణ పార్టీలో చేర్చుకొనే విషయమై సోమవారం సాయంత్రం మధు యాష్కి, ఎమ్మెల్సీ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధులు తేజావత్ బెల్లయ్య నాయక్, అద్దంకి దయాకర్, వెన్నం శ్రీకాంత్ రెడ్డి, నూకల నరేష్ రెడ్డిలని డి. వై. గిరి కలుసుకొనున్నారు.

**నున్న రమణ కాంగ్రెస్ లో చేరితే జోషే**

కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు 6 ప్రస్తుత ఎంపీటీసీలు, 6 సర్పంచ్ లు, నియోజకవర్గంలోని ముఖ్య నేతలు నున్న రమణతో పాటు సిద్ధం అవుతున్నారు. డోర్నకల్, కురవి మండలాల్లో ఆయన అనుచరులు సుమారు 15 వేల మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తుంది. కాగా ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాలో వ్యాపార కార్యకలాపాలు ఉన్న ఈయనతో పాటు ఖమ్మం జిల్లా నుండి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ మేరకు సామాజికంగా వ్యాపార, రాజకీయ పరిచయాలు కలిగిన నున్న రమణను పార్టీలో చేర్చుకోవాలని ఆయన ఖమ్మంలోని మద్దతుదారులు సీనియర్ కాంగ్రెస్ నేత రామసహాయం సురేందర్ రెడ్డి ఆయన తనయుడు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురామ్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఖమ్మంలోని ఆయన మద్దతుదారులు కలిసి చెప్పినట్లు తెలిసింది.

## బస్తర్ మహారాజుకు ఖమ్మం బీజేపీ నేతల ఘన స్వాగతం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్ కాకతీయ కు జిల్లా బీజేపీ నేతలు సోమవారం రాత్రి ఘన స్వాగతం పలికారు. ఒక ప్రైవేటు విడిదిలో బసచేసిన మహారాజు ను జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ నేతృత్వంలోని నేతల బృందం మర్యాదపూర్వకంగా కలుసుకుని సత్కరించింది. బీజేపీ విజయం కోసం బిజీ షెడ్యూల్ లోనూ ఖమ్మం వచ్చినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. తన ఆత్మీయ మిత్రుడు, సేవా తత్పరుడు అయిన వినోద్ రావు విజయం కోసం శ్రమిస్తున్నందుకు మహారాజు వారిని అభినందించారు. మహారాజును సత్కరించిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, రాష్ట్ర మహిళా మోర్చ లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, ఖమ్మం పట్టణ మండల అధ్యక్షులు, కుమిలి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ గుప్త, బిజె ఏం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల భద్రం, పట్టణ ప్రధాన కార్యదర్శులు దీకొండ శ్యామ్ సుందర్, అంకతి పాపారావు, శాసనాల సాయిరాం, బోయినపల్లి సురేష్. తదితరులు ఉన్నారు.

## హత్య కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులు

-అక్రమ సంబంధంతోనే భర్త హత్య
-కేసును ఛేదించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ శంషాబాద్ పోలీసులు
-భర్తను అడ్డు తొలగించేందుకు ప్రియుడి సహకారంతో హత్య
-ముద్దాయిలను అరెస్ట్ రిమాండ్ కు తరలింపు.
-బెలోనో వెహికల్, 3 మొబైల్స్, వీల్ రాడ్, కిడ్నీ వాటర్ బాటిల్ స్వాధీనం
-వివరాలు వెల్లడించిన శంషాబాద్ డిసిపి.



**తరంగాలు/శంషాబాద్**

అక్రమ సంబందం పెట్టుకొని భర్తను అడ్డు తొలగించుకోవాలనే నెపంతో తన ప్రియుడు యాదగిరితో కలసి హత్య చేసిన కేసును కడ్తాల్ పోలీసులు చేదించారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..మృతుడి కుటుంబీకులు రఘు నందన్ ఫిర్యాదు చేశారు.కడ్తాల్ సమీపంలోని మక్తమాదారం బటర్ఫ్లై వెంచర్ లో గుర్తు పట్టని విధంగా ఉన్న మృతుడి ఆచూకీ కేసును ఛేదించిన పోలీసులు....కడారి యాదగిరి సంవత్సరం క్రితం వేస్టేజ్ వ్యాపారంతో రవీందర్ అతని భార్యను పరిచయం ఏర్పడింది.కొన్నాళ్లకు రవీందర్ భార్య తాండ్ర గీత యాదగిరి మద్య అక్రమ సంబంధానికి దారి తీసింది.దీంతో ఎలాగైనా తన భర్త అయినా తాండ్ర రవీందర్ ను అంతమొందించాలని భార్య ప్రియుడు యాదగిరి భావించారు. మోటార్ వెహికల్ పై వెళ్తున్న రవీందర్ ను మట్టు కల్పించేందుకు మీర్పేట సమీపంలో బెలోనో వాహనంతో ఢీకొట్టాడు.కానీ అదృష్టవశాత్తూ రవీందర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.మీర్పేట్ పోలీస్ స్టేషన్లో రవీందర్ ఫిర్యాదు చేశారు.%జతీ.చీశీ-22/2024 ఖ/గా 341,324,354ఱ% కేసు నమోదు చేశారు.కేసు నమోదు అయిన అనంతరం మార్చ్ లోక్ అదాలత్ తో 11/03/2024 రాజీ పరిచారు.అంతటితో ఆగకుండా ఎలాగైనా రవీందర్ ను హత్య చేయాలని ఆలోచనతో భార్యా ఇచ్చే సమాచారంతో ముందుకు వెళ్లారు.సెక్యూరిటీ గార్డుగా రవీందర్ విధులు నిర్వహించే ప్రదేశం విశాల్ మార్ట్ వద్దకు యాదగిరి మారో వ్యక్తి అనిల్ కుమార్ ఇద్దరు కలిసి బెలోనో వాహనం లో కిడ్నాప్ చేశారు.రవీందర్ ను దారణంగా చిత్రహింసలకు గురిచేసి అతి కిరాతకంగా పెట్రోల్ పోసి బతికుండగానే నిప్పంటించారు.100 మీటర్ల వరకు నడుస్తూ అరుస్తూ మృతి చెందాడని నిర్ధారించారు.ముద్దాయిలు ఏ వన్, కడరీ యాదగిరి, ఎ 2 అనిల్ కుమార్, ఏ 3 గీతను అరెస్టు చేసి కటకటాలోకి నెట్టారు. వీరి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, కిడ్నీ వాటర్ బాటిల్, బెలోనో వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేసును చేదించిన పోలీసులకు ఉన్నత అధికారులు అభినందించి రివార్డులను అందజేశారు.

# మాజీ మంత్రి మానసిక పరిస్థితి సరిగా లేక జిల్లాల రద్దు పై దుష్ప్రచారం

-జిల్లాలను రద్దు చేయరు
-మల్లు రవి గెలుపుతోనే నాగర్ కర్నూల్ అభివృద్ధి కాంగ్రెస్ తో సుస్థిరపాలన
-ఇంటింటి ప్రచారం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**తరంగాలు-వనపర్తి**
మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేక జిల్లాల రద్దు పై దుష్ప్రచారం చేస్తున్నారని ఈ ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి గెలుపుతో నాగర్ కర్నూల్ లో అభివృద్ధి, దేశంలో సుస్థిర పాలన ఉంటుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుభోదయం అనే కార్యక్రమంలో భాగంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి సోమవారం రాయిగడ్డ, నడిమిగేరి తదితర ప్రాంతాలలో మల్లు రవి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తూడి మేఘారెడ్డి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఐదు నెలలు గడిచింది. ఏ హామీలు అమలు చేశామో, పార్లమెంటు ఎన్నికలలో గెలిచిన తర్వాత ఎలాంటి హామీలు అమలు చేయబోతున్నామో ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో వనపర్తి, పెబ్బేరు మున్సిపల్ పరిధిలో 30 వేల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలిశామని వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కరించే దిశగా ముందుకెళు_న్నామని అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి మాటున కొందరు నాయకులు నిధులను దోచుకున్నారని, కొన్ని కాలనీలలో కరెంటు, సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం సరిగా లేదని వాటిని ఎన్నికలకు కోడ్ ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో వనపర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఓ మాజీ మంత్రి, తన మానసిక పరిస్థితి సరిగా లేక కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలను రద్దు చేస్తున్నదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను రద్దు చేస్తానని ఎప్పుడు, ఎక్కడా చెప్పలేదని, జిల్లాలను ఎవరు రద్దు చేయరని బిఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని అన్నారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని ప్రజలను కోరారు.

## ధాన్యం కొనుగోళ్లలో అధికారులు అలసత్వం ప్రదర్శించరాదు

-రైతులను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవు : మంత్రి జూపల్లి



**తరంగాలు-పానగల్**
వరి ధాన్యం కొనుగోళ్లలో రైతుల పట్ల అలసత్వం ప్రదర్శించరాదని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను హెచ్చరించారు. పానగల్ మండల కేంద్రంలో వరి ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని సోమవారం మంత్రి సందర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అధికారులు, రైతులతో మంత్రి జూపల్లి మాట్లాడారు. తేమ శాతం పేరుతో అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని, రసీదులు కూడా ఇవ్వడం లేదని రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన మంత్రి డీఆర్డీవోతో ఫోన్ లో మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదన్నారు. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. కొనుగోళ్లు వేగవంతం చెయ్యక పోతే చర్యలు తప్పవంటూ ఆయన అధికారులను హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెపి కీలక నేత

-సిఎం రేవంత్ సమక్షంలో పార్టీలో చేరిన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



**తరంగాలు-హైదరాబాద్,**
లోక్ సభ ఎన్నికలకు ముందు హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపికి బిగ్ షాక్ తగిలింది. కీలక నేత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి సోమవారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో చక్రవర్తి కాంగ్రెస్ పార్టీ జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఆయనకు హస్తం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ పై పోటీ చేశారు. బండి సంజయ్ కి మంచి ఆప్తుడిగా బొమ్మ శ్రీరామ్ కు గుర్తింపు తెచ్చుకున్నాడు.

## గ్రామీణ క్రీడాకారులకు చేయూత అందిస్తా

-ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి




**తరంగాలు-రాచూర్**
గ్రామీణ క్రీడాకారులకు చేయూత అంది స్తానని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలో ని రాచూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఆర్ పి ఎల్ 4 క్రికెట్ టోర్నమెంట్ ప్రదర్శనను తిలకించారు.ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.యువత చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకుంటానని అన్నారు.
పేద క్రీడాకారులకు అండగా ఉంటానని పేర్కొన్నారు.క్రీడాకారులు శాలువాతో గోలి శ్రీనివాస్ రెడ్డి నీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి ,మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు ఈశ్వరయ్య, శేఖర్ రాఘవేందర్ రెడ్డి, రాధా కిషన్, తాసిద్దిన్ , జంగయ్య రమేష్, సుధీర్, బాలకృష్ణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దు

-ప్రభుత్వంపై కోపాన్ని ఓట్ల రూపంలో చూపించాలి
-రైతుల పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకు
- ప్రజల ముందే తగులబెట్టిన చంద్రబాబు



**తరంగాలు-కర్నూలు,**
సైకో జగన్‌ను నమ్మి మరోసారి మోసపోవద్దని.. రాష్ట్ర ప్రభుత్వంపై కోపాన్ని, ఆగ్రహాన్ని ఓట్ల రూపంలో చూపించాలని ప్రజలకు తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఈనెల 13న జరిగే ఎన్నికల్లో వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ఆయన మాట్లాడారు. రైతుల పాసు పుస్తకాలపై జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఓ పాసు పుస్తకం ప్రతిని ఆయన చించి తగులబెట్టారు. 'రాష్ట్రంలో వ్యవస్థలన్నీ సర్వనాశనం చేశారు. కోడికత్తి, గులకరాయి నాటకాలాడారు. జగన్ నాటకాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ప్రజా వేదికను కూల్చేసి విధ్వంసానికి నాంది పలికారు. రాయలసీమలో 198 ప్రాజెక్టులు పూర్తిగా రద్దు చేశారు. ఐదేళ్లు జగన్ పరదాలు కట్టుకొని తిరిగారు. అబద్దాలు చెప్పి ఇంకెంతకాలం మోసం చేస్తారు? మీ పాసు పుస్తకాలపై ఆయన ఫొటో ఎందుకు?అందుకే దాన్ని చించి తగులబెడుతున్నా. మీ భూములన్నీ కాజేస్తే చూస్తూ ఊరుకోవాలా?ఆస్తులు కొట్టేసేవాడు కావాలా? ఆస్తులు పెంచేవాడు కావాలా? జగన్ దోచేసిన డబ్బు ప్రజలకు చేరాలి. అందుకే నేను పోరాడుతున్నానని చంద్రబాబు అన్నారు. ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టూ పూర్తిచేయలేని అసమర్థుడు జగన్. ఆయన మానసిక స్థితిని అధ్యయనం చేస్తే నార్సి విధానమని తేలింది. ఆ స్థితి ఉంటే వాళ్లు చెప్పిందే చేయాలి.. లేకపోతే దాడి చేసి చంపేస్తారు. మీ జీవితాలను మార్చే సూపర్ సిక్స్ పథకాలతో ముందుకొస్తున్నా.. దీనికి మోదీ గ్యారంటీ కూడా కలుపుతున్నా' అని చంద్రబాబు అన్నారు.సీఎం జగన్మోహన్ రెడ్డి సొంత ఇలాకా పులివెందుల లో ఎదురుగాలి వీస్తోందని, దీంతో ఆయన ఫ్రెస్టేషన్‌లోకి వెళ్లిపోయారని చంద్రబాబు నాయుడు అన్నారు. పాణ్యం నియోజకవర్గం చెన్నమ్మ సర్కిల్‌లో ఆయన ప్రజాగళం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రాజెక్టులకు మరమ్మతులు చేయక పోవడంతో కొట్టుకుపోయాయని, జే బ్రాండ్ స్మశానంకు పంపే బ్రాండ్ జే బ్రాండ్ డబ్బులు జగ్గూ బాయ్‌కి వెళ్తున్నాయని తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో జే బ్రాండ్ పని అయిపోయిందని చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. జే బ్రాండ్‌ను స్మశానానికి పంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే డబ్బులు జే బ్రాండ్ డాన్ జగ్గూ బాయ్‌కు వస్తున్నాయని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యం బాగోలేకున్నా సీఎం జగన్ పట్టించుకోవడం లేదని విమర్శించారు. కల్తీ మద్యం తాగి చనిపోతున్నా సీఎం జగన్ లెక్క చేయడం లేదని మండిపడ్డారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ గురించి చంద్రబాబు మాట్లాడారు. దాని వల్ల మీ ఇళ్లు, పొలం ఏవీ మీ పేరు మీద ఉండవని ప్రజలకు సూచించారు. దానికి సంబంధించిన జీవో ప్రతులను చంద్రబాబు తగల బెట్టారు. సీఎం జగన్ సైకో అని విమర్శించారు. అబద్దాలు చెప్పి, చెప్పి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు మరమ్మతులు చేయక పోవడంతో కొట్టుకుపోయాయని వివరించారు. పాన్యం ఎమ్మెల్యేగా గౌరు చరితా రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించండితో గెలిపించాలని ప్రజలను చంద్రబాబు కోరారు.

# జగిత్యాలలో గురువు రమణయ్యకు కెసిఆర్ పరామర్శ

-ఆశీర్వాదం తీసుకున్న బిఆర్ఎస్ అధినేత



**తరంగాలు-జగిత్యాల,**
జగిత్యాలలో తన గురువు, ప్రముఖ కవి, రచయిత జైషెట్టి రమణయ్య ఇంటికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెళ్లారు. కేసీఆర్ సిద్ధిపేటలో ఇంటర్ చదువుకునే రోజుల్లో హిస్టరీ సబ్జెక్ట్ చెప్పిన గురువు జైశెట్టి రమణయ్య. అనారోగ్యంతో బాధపడుతున్న రమణయ్యతో పాటు ఆయన కుటుంబ సభ్యులతో కేసీఆర్ మాట్లాడారు. బస్సు యాత్రలో భాగంగా జగిత్యాలలో బస చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, స్థానికంగా నివాసం ఉంటున్న తన చిన్న నాటి గురువు ప్రముఖ కవి జైశెట్టి రమణయ్య వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు. వయోభారంతో అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న వారిని కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా తాను ఇంటర్మీడియట్ చదువుతున్న రోజుల్లో సిద్ధిపేట జూనియర్ కాలేజీలో హిస్టరీ లెక్చరర్ గా తనకు చరిత్ర పాఠాలు నేర్పిన నాటి జ్ఞాపకాలను కేసీఆర్ నెమరు వేసుకున్నారు. సిద్ధిపేట జిల్లా కావాలని 30 ఏండ్ల కిందనే కేసీఆర్ నాటి కేంద్ర మంత్రికి వినతిని అందించిన విషయాన్ని గురువు రమణయ్య గుర్తు చేశారు. ప్రజలను చైతన్యం చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి తెలంగాణ రాష్టాన్ని సాధించిన ఘనత నీదేనని తన శిష్యుడు కేసీఆర్ ను కొనియాడారు. సాధించిన రాష్టాన్ని అనతి కాలంలోనే అభివృద్ధి చేసి తెలంగాణ ఔన్నత్యాన్ని దేశంలో నిలిపావని మెచ్చుకున్నారు. కష్టాలను నష్టాలను సుఖాలను బాధలను జయాలను అపజయాలను సమ స్థితిలో స్వీకరించడం కేసీఆర్ కు చిన్ననాటి నుండీ అలవాటేనని అదే ఆయన విజయాలకు మూలమని, అదే స్థిత ప్రజ్ఞతను కొనసాగిస్తూ భవిష్యత్తులో విజయాలు సాధిస్తూ తెలంగాణ ప్రజల కన్నీళ్లు తూడ్చడంలో ముందుండాలని, తెలంగాణ ప్రజల సంక్షేమానికి ఇంకా చాలా చేయాల్సి ఉన్నదని తన శిష్యునికి రమణయ్య ఉద్బోధించారు. తనను పరామర్శించడానికి వచ్చిన శిష్యుడు కేసీఆర్ తో పావుగంట పాటు ఇష్టాగోష్టి కొనసాగించారు. అనంతరం గురువు వద్ద మరోసారి ఆశీర్వాదం వీడ్కోలు తీసుకుని తన పదమూడో రోజు బస్సు యాత్రను కొనసాగించేందుకు కేసీఆర్ ముందుకు కదిలారు.

# బిజెపి గురించి వ్యతిరేకంగా మాట్లాడితే కష్టమే

**-ఇడి.ఐటి రైడ్స్‌తో బెదరిస్తున్నారు**
**-మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘురామ**



**తరంగాలు-ఖమ్మం,**
బీజేపీ గురించి వ్యతిరేకంగా మాట్లాడితే ఈడీ, ఐటీ రైడ్స్ చేయిస్తున్నారంటూ బీజేపీపై కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బిజెపి తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ప్రసాద్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి హాజరయ్యారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రసాద్ హైట్స్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. ఈ సందర్భంగా రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. నగరంలో ఉండేవారు చాలా చైతన్య వంతులన్నారు. బీజేపీ గురించి మాట్లాడితే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విరుచుకుపడ్డారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం అంటున్నారని.. 10 ఏళ్లు అధికారంలో ఉండి కొత్తగూడెం రైల్వే లైన్‌ను ఎందుకు వేయించలేదని ప్రశ్నించారు. రాముడిని కొలిచేది తామే అన్నట్లు రాముడిని రాజకీయాల్లోకి బీజేపీ లాగుతోందని మండిపడ్డారు. గతంలో గ్యాస్ ధర కేవలం రూ.500 ఉండేది, బీజేపీ వచ్చాక మాత్రం ఆ ధర అందలానికి ఎక్కిందన్నారు. బీఆర్ఎస్ సుమారు 3 వేల రోజులు అధికారంలో ఉందని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం 140 రోజులే అవుతుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో సుమారు అన్ని అయినట్లే అని చెప్పుకొచ్చారు. 10 ఏళ్లు పరిపాలన చేసి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ధరణి ద్వారా రాష్ట్రంలో ఉన్న చికాకులను కాంగ్రెస్ ప్రభుత్వం మీద పడేలా చేశారన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు శక్తివంతులైన నాయకులు ఉన్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ ఖమ్మం జిల్లాకు ఇంత శక్తివంతమైన నాయకులు లేరన్నారు. కాబట్టి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. 'నాకు ఒక్క అవకాశం ఇవ్వండి ఖమ్మం జిల్లాను వదలకుండా ఉంటాను' అని రామ సహాయం రఘురాంరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రఘురాంరెడ్డి కోడలు దగ్గుబాటి ఆశ్రిత పాల్గొని ప్రసంగించారు. 'మా మామ గురించి మాట్లాడాలి అంటే ఇక్కడ రోజంతా ఉండాల్సి వస్తుంది. ఆయన జిల్లాకు సేవ చేయాలన్న సంకల్పంతో ఉన్నారు . ఆయన వారి కొడుకు మాట కంటే ఎక్కువగా నా మాటే వింటారు. ఆయనకు మద్దతుగా మా నాన్న రేపు ఖమ్మంలో పర్యటిస్తారు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపిస్తారని కోరుకుంటున్నాను' అని ఆశ్రిత పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డిలాగా అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

**-డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్**
**-గురుకులాల కార్యదర్శిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాను**
**-ఎంపీగా గెలిపిస్తే నాగర్ కర్నూల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా**



**తరంగాలు-వనపర్తి**
అధికారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా అబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు అడగనని,నిజాలు మాత్రమే ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం వనపర్తి లోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గురుకులాల కార్యదర్శిగా కేసీఆర్ ప్రోత్సాహంతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దానని తెలిపారు.గురుకులాల్లో చదివిన విద్యార్థులు పైలట్లుగా, ఇంజనీర్లుగా, నౌకలు నడిపే కెప్టెన్లుగా తయారు చేశానని తెలిపారు.డా.బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు అనే వజ్రాయుధంతో పేదల బతుకులు మార్చాలనే దృఢ సంకల్పంతో రాజకీయాల్లోకి ప్రవేశించానన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు. బిజెపి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, రాజ్యాంగం రద్దవుతుందని అన్నారు. రాజ్యాంగం పేదల బతుకులు చీకటి యుగంలోకి వెళ్తాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై అత్యాచారాలు,దాడులు,హత్యలు అధికమయ్యాయని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చేస్తానని బిజెపి హామీ ఇస్తే ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపికి మద్దతిస్తున్నారు.కానీ దళితులపై వివక్ష చూపుతున్న పార్టీ బిజెపినేనని అన్నారు. మణిపూర్ లో మహిళలపై దాడి చేసి నగ్నంగా ఊరేగించిన చరిత్ర బీజేపిదని విమర్శించారు. మాదిగల ఆత్మీయ సభ ఏ కులానికి కూడా వ్యతిరేకం కాదన్న ఆయన మాదిగలంతా రాజకీయంగా ఏకమై రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేసి, చట్టసభల్లోకి అడిగిడాలని కోరారు.తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో గలం విప్పి, దశాబ్దాలుగా నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.

**స్థానికేతరుడు మల్లు రవిని ఓడించండి**
**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

నాగర్ కర్నూల్ ప్రాంతంలో స్థానికేతరులు ఎంపీగా పోటీ చేస్తే ప్రజలు గెలిపించారని అన్నారు. ఖమ్మంకు చెందిన మల్లు అనంత రాములు, మల్లు రవిని రెండు సార్లు ఎంపీగా,నంది ఎల్లయ్యను ప్రజలు గెలిపించారని గుర్తు చేశారు. స్థానికుడు తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ఇసుకలో అక్షరాలు దిద్దిన విద్యావంతుడు, పేద ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలిన ప్రవీణ్ కుమార్ ను కుల, మతలకు అతీతంగా ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రవీణ్ కుమార్ లాంటి వ్యక్తిని పార్లమెంట్ కు పంపితే పార్లమెంటుకే గౌరవం పెరుగుతుందన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులకు రైతుబంధు రావడంలేదని అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి, కరెంటు కష్టాలు మొదలయ్యా అని విమర్శించారు. మాదిగలంతా ఏకగ్రీవంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

**ప్రవీణ్ కుమార్ ను గెలిపించండి**
**మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి**

గురుకులాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించి లక్షలాదిమంది ఉన్నతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపై ఉందని అన్నారు. ఆయన ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి హామీ కల్పిస్తారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వద్దకు హామీలుగా మిగిలాయి తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే భారాసకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ రంగినేని అభిలాష్ రావు, మాదిగ ఐక్య వేదిక నాయకులు నాయకులు మంగి విజయ్,గోవర్ధన్, గాయకుడు గిద్దె రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడమే కాంగ్రెస్ లక్ష్యం

**- కల్వకుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహ్మద్ ఇమ్రాన్ బాబాలి**



**తరంగాలు-కడ్తాల్**
పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మొహ్మద్ ఇమ్రాన్ బాబా అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఇమ్రాన్ బాబా మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఘనవిజయం సాధించడం ఖాయమని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, యువత రైతులు, మహిళలు, నిరుద్యోగులతో పాటు, అన్ని సామాజిక వర్గాలకు మేలు చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కానీ, ఉపాధి హామీ పథకం కింద రోజువారి వేతనం 400కు పెంచనున్నట్లు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ తో పాటు, బీమా సదుపాయం కల్పిస్తామన్నారు. మా లక్ష్మి పథకం కింద నిరుపేద మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు, దేశ వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే నిరుద్యోగులకు జీతాలలో వెలుగులు నింపుతుందని చెప్పారు. బిజెపి బిఆర్ఎస్ నాయకులు చేసిన అసత్య ప్రచారాలను, మాయమాటలను నమ్మొద్దన్నారు. రాహుల్ గాంధీ ని ప్రధాని అయితే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుందని ఇమ్రాన్ బాబా అన్నారు.

# ఎమ్మెల్యే కారు ఢీకొని ఒక వ్యక్తి మృతి మరో వ్యక్తికి తీవ్ర గాయాలు



**తరంగాలు-తలకొండపల్లి**
కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం ఢీకొని ఒక వ్యక్తి మరణించాడు మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ శివారులో రామాసి పల్లి మైసమ్మ దేవాలయం వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొడితే అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

# నందివనపర్తి లో బీజేపీ ఎన్నికల ప్రచారం



**తరంగాలు-యాచారం**
యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి లో భువనగిరి బిజెపి పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలిపించాలని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల వెంకటరెడ్డి , మాజీ సర్పంచ్ రాయికంటి కుమార్ , జిల్లా ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగిక రమేష్ .... నాయిని బుచ్చిరెడ్డివార్డు సభ్యులు కొండాపురం నాగరాజు ,గడ్డం దయాకర్ బీజేపీ, ఏబీవీపీ, కార్యకర్తలు పాల్గొన్నారు

## కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు



**తరంగాలు-కల్వకుర్తి**
కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వాహనం ద్విచక్ర ఢీకొని మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి నరేష్ అనే యువకుడు అక్కడికక్కడే మరణించాడు.మరో యువకుడు బైరపాక పరుషరాములుకు తీవ్ర గాయాలయ్యాయి. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ శివారులో రామాసి పల్లి మైసమ్మ దేవాలయం వద్ద ఈ ప్రమాదం జరిగింది.ఎమ్మెల్యేకు కార్‌లో ఉన్న బెలూన్స్ ఓపెన్ కావడం వలన ఎమ్మెల్యేకు గాయాలయ్యాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు క్షతగాత్రులను కల్వకుర్తి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.అక్కడ చికిత్స అందిస్తున్నారు...

# క్యామ మల్లేష్ గెలుపు ఖాయం : మాజీ జడ్పీటీసీ రామచంద్రయ్య



**తరంగాలు-యాచారం**
యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామములో భువనగిరి పార్లమెం బి ఆర్ ఎస్ అభ్యర్థి క్యామ .మల్లేష్ ను భారీ మెజార్టీ తో గెలి పిచాలని మాజీ జడ్పీటీసీ కందుకూరు రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఇంటి ఇంటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

MOVIES TIME



తరంగాలు
RNI : TELTEL/2022/83463
Tharangalu Daily News Paper

# హీరోయిన్స్‌ను బీట్ చేసేలాఅందాలతో కవ్విస్తున్న హరితేజ



హరితేజ .. సీరీయల్స్ ద్వారా మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈమె.. పలు టీవీషోలో కనిపించి మెప్పించింది. మనసు మమత, రక్త సంబంధం, అభిషేకం, తాళి కట్టు శు భవేళ, శివరంజని, కన్యాదానం ఇలా పలు సీరియల్స్ లో నటించింది హరితేజ. ఆతర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో వచ్చిన అఆ సినిమాతో వెండితెర పై మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ సినిమాలో హీరోయిన్ సమంత పనిమనిషిగా నటించింది. అలాగే తన కామెడీ టైమింగ్ తో ఆకట్టుకుంది హరితేజ ఆతర్వాత ఎన్టీఆర్ హోస్ట్ గా వ్యవహరించిన బిగ్ బాస్ సీజన్ 1 లో కంటెస్టెంట్ గా పాల్గొంది. బిగ్ బాస్ లో తన ఆటతో పాటు అల్లరితో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ క్రేజ్ తోనే ఆతర్వాత కొన్ని సినిమాల్లో అవకాశాలు అందుకుంది. సినిమాలతో పాటు చాలా టీవీ షోలకు యాంకర్ గా చేసి ప్రేక్షకులను మెప్పించింది. ఇదిలా ఉంటే ఉప్పుడు సోషల్ మీడియాలో హరితేజ మాములు సందడి చేయడం లేదు. ఓ రేంజ్ లో అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. తాజాగా హరితేజ సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది. బ్లాక్ కలర్ డ్రస్ లో అందాలతో కవ్విస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది ఈ చిన్నది. హీరోయిన్స్ లా మారి గ్లామర్ ఫోటోలు షేర్ చేసింది హరితేజ. ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

# ఎర్ర కలువ పువ్వులా మెస్మరైజ్ చేస్తున్న మీనాక్షి చౌదరి.




చిన్న సినిమాలతో కెరీర్ స్టార్ట్ చేసిన స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేస్తున్నారు ఓ యంగ్ బ్యూటీ. రీసెంట్‌గా సూపర్ స్టార్ సినిమాలో గెస్ట్ రోల్ చేసిన ఈ బ్యూటీ. ఇప్పుడు మరిన్ని సినిమాలతో బిజీ అవుతున్నారు మీనాక్షి చౌదరి. ఈ అమ్మడు ఇప్పుడిప్పుడే కెరీర్ లో ఎదుగుతుంది. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయ్యింది మీనాక్షి చౌదరి. ఈ సినిమాతో మీనాక్షి నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఆతర్వాత రవితేజ ఖిలాడీ సినిమాలో అవకాశం అందుకుంది మీనాక్షి చౌదరి. ఈ సినిమాలో తన నటనతో పాటు అందంతోనూ కవ్వించింది. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో క్రేజీ ఆఫర్స్ ఉన్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోల సినిమాల్లో నటిస్తూనే తమిళ్ ఇండస్ట్రీ పై కూడా దృష్టి పెట్టింది ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. క్రేజీ ఫోజులతో మీనాక్షి కొన్ని ఫోటోలను పంచుకుంది. ఈ ఫొటోస్ ఇప్పుడు వైరల్ గా మారాయి. కుర్రాళ్ళు ఈ ఫోటోలకు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. ఎడ్ శారీలో మెరిసిన ఫొటోస్ లో యువకులను బాగా ఆకట్టుకుంటున్నాయి.. ఈ ఫొటోస్ లో మీనాక్షి మరింత ముద్దుగా కనిపిస్తుంది అని కామెంట్స్ వస్తున్నాయి.

# తగ్గేదే లే.. బిజీయెస్ట్ హీరోయిన్‌గా ప్రియమణి..!

ఎవరే అతగాడు సినిమాతో తొలిసారి సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది ప్రియమణి పెళ్లైన కొత్తలో సినిమాతో మంచి బ్రేక్ అందుకుంది. ఆ తర్వాత నాగార్జున, జగపతిబాబు, రవితేజ, జూనియర్ ఎన్టీఆర్, గోపీచంద్ లాంటి హీరోలతో సక్సెస్‌ఫుల్ చిత్రాల్లో నటించింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గేదేలే అనే ఫార్ములాను అప్లై చేస్తోంది. సౌత్‌లో టాప్ స్టార్లతో కలిసి నటించి టాప్ హీరోయిన్‌గా నిలిచింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యా సినిమాలు చేస్తూ దేశంలోనే వన్ ది టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతోంది. వచ్చే రెండేళ్లపాటు తన డేట్స్ అన్నీ ఫుల్ అయ్యాయంటే ప్రియమణి ఎంత బిజీగా ఉందో అర్థమవుతుంది. ఇక ఓటీటీ సినిమాల విషయానికొస్తే ఈ భామ దర్శకనిర్మాతలకు మోస్ట్ వాంటెడ్ సెలబ్రిటీగా మారిపోయింది. చివరగా ఓటీటీ ప్రాజెక్ట్ భామాకలాపం 2తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ప్రియమణి.. తాజాగా మోస్ట్ ఎవెయిటెడ్ అమెజాన్ ప్రైమ్ వీడియో షో ది ఫ్యామిలీ మ్యాన్ 3 షూటింగ్ కూడా మొదలుపెట్టింది. అజయ్ దేవ్‌గన్ నటించిన మైదాన్ సినిమాతో ప్రేక్షకులను పలుకరించింది. ప్రస్తుతం తమిళంలో కొటేషన్ గ్యాంగ్‌లో నటిస్తుండగా.. షూటింగ్ పూర్తి చేసుకుంది. మరోవైపు కన్నడలో చిత్రంలో నటిస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ప్రియమణి ది ఫ్యామిలీ మ్యాన్ 3తో ఎలా ఎంటర్‌టైన్ చేస్తుందో చూడాలంటున్నారు సినీ జనాలు. మొత్తానికి పెళ్లికి ముందు పెళ్లి తర్వాత నో రెస్ట్ అంటూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది






# కుబేర సినిమా కోసం ధనుష్ సాహసం

## పది గంటల పాటు డంప్‌యార్డ్‌లో నటుడు

ధనుష్, నాగార్జున అక్కినేని ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తోంది. ప్రస్తుతం ముంబయిలో శరవేగంగా షూటింగ్ జరుగుతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో తెగ షేర్ అవుతోంది. అది చూసిన నెటిజన్లు ధనుష్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ముంబయిలోని అత్యంత పెద్ద డంప్‌యార్డ్‌లో షూటింగ్ చేయాలని చిత్రబృందం నిర్ణయించిందట. ఇక ఆ సన్నివేశాలు సహజంగా రావడం కోసం ధనుష్ 10 గంటల సేపు మాస్క్ కూడా లేకుండా డంప్‌యార్డ్‌లో నటించారని సినీవర్గాలు పోస్ట్‌లు పెట్టాయి. దీంతో సినిమాలపై ఆయనకున్న నిబద్ధతను నెటిజన్లు కొనియాడుతున్నారు. ఇందులో ధనుష్ డీగ్లామరైజ్ పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. నాగార్జున ఫస్ట్‌లుక్ రిలీజ్‌చేయగా మంచి స్పందన వచ్చింది. సున్నితమైన అంశాలతో, మనసుల్ని హత్తుకునేలా కథలు చెప్పడం శేఖర్ కమ్ముల శైలి. 'కుబేర'తో తనదైన శైలిలో ఫిలాసఫీ చెప్పబోతున్నారు.. వాణిజ్య హంగుల్ని మేళవించి ఆయన తన మార్క్ కథ, కథనాల్ని తెరపై ఆవిష్కరించనున్నారు. దీంతో ఈ సినిమాలో ధనుష్, నాగార్జునల పాత్రలు ఎలా ఉండనున్నాయన్నది ఆసక్తికరంగా మారింది. కొత్త కాన్సెప్ట్‌తో రానున్న ఈ చిత్రంలో రష్మిక కథానాయిక. ఇటీవల ఈ చిత్రంపై ఆమె మాట్లాడుతూ.. 'ఇంత మంచి ప్రాజెక్ట్‌లో పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. ప్రస్తుతం సుదీర్ఘమైన నెట్ షిఫ్ట్‌లో షూటింగ్ జరుగుతుంది' అని చెప్పారు.

# శరవవేగంగా గేమ్ ఛేంజర్ షూటింగ్

## చిత్రంలో సన్నివేశం లీక్..నెట్టింట హల్‌చల్



రామ్ చరణ్, కియారా అద్వానీ జంటగా 'గేమ్ చేంజర్' సినిమా చిత్రీకరణ జరుగుతున్నశరవేగంగా సాగుతోంది. శంకర్ ఈ సినిమాకి దర్శకుడు, దిల్ రాజు నిర్మాత. రామ్ చరణ్ ఈ సినిమాలో రెండు పాత్రల్లో కనపడనున్నారని తెలుస్తోంది. ఒక పాత్రకి కియారా అద్వానీ కథానాయిక కాగా, ఇంకో పాత్రకి అంజలి కథానాయిక. ఈ సినిమాలో ఇంకా చాలామంది నటీనటులు వున్నారు, అందులో శ్రీకాంత్, ఎస్.జె. సూర్య, సునీల్, సముద్రఖని, జయరాం లాంటి వారు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మళ్ళీ వార్తల్లో వుంది. ఈసారి ఈ సినిమా చిత్రీకరణ జరుగుతుండగా ఈ సినిమా నుంచి లీకయిన సన్నివేశం ఒకటి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. అందులో పంచె కట్టులో వున్న రామ్ చరణ్, శ్రీకాంత్ ని హగ్ చేసుకుంటూ వున్న సన్నివేశం లీకయింది. మెగా అభిమానులు ఈ సన్నివేశం చూసి, ఇది థియేటర్ లో అయితే అదిరిపోతుంది అని సామాజిక మాధ్యమాల్లో ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. మామూలుగా పెద్ద సినిమాలు చిత్రీకరణ జరుగుతున్నప్పుడు మొబైల్ ఫోన్స్ సెట్ పైకి తీసుకెళ్లనివ్వరు, కానీ మరి ఈ సన్నివేశం ఎలా లీకయిందో కూడా అర్థం కావటం లేదు అని చిత్ర యూనిట్ సభ్యులు అంటున్నారు.అయితే ఇదేమీ మొదటిసారి కాదని, ఇంతకు ముందు కూడా ఈ చిత్రం నుండి, అలాగే వేరే చిత్రాల నుండి కూడా ఇలా చిత్రీకరణ సమయంలో సన్నివేశాలు సామాజిక మాధ్యమాల్లో పెట్టారని అంటున్నారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com